# దేవున్ని సేవించడానికి కలిసి పనిచేయడం

**ప్రార్థన :** "ప్రియమైన దేవా పిల్లలు తమ విశ్వాసాన్ని పునరుజ్జీవింపచేసుకొని పాపం నుండి వైదొలగి నిన్ను సేవించడానికి సహాయంచేయి"

పిల్లల అవసరాలు మరియు వయసులకు తగిన ఏ కార్యక్రమాన్నైనా క్రింది వాటి నుండి ఎన్నుకొండి.



ఒక పెద్ద అబ్బాయి/అమ్మాయి గానీ లేదా టీచర్‌గానీ **2 దినవృత్తాంతములు 30వ అధ్యాయం** నుండి రాజైన హిజ్కియా కథను చెప్పాలి లేదా చదివి వినిపించాలి.

- ఒక రాజు తన ప్రజల యొద్దకు బోధకులను పంపించి వారిలో పునరుజ్జీవాన్ని ఏ విధంగా తెచ్చాడో ఈ కథ వివరిస్తుంది.

కథ చెప్పిన తర్వాత ఈ ప్రశ్నలడగండి. *(ప్రతి ప్రశ్న తర్వాత జవాబు ఇవ్వబడింది)*

- యెరూషలేంలో పస్కా పండుగను ఆచరించడానికి, దేవున్ని ఆరాధించడానికి ఎవరు ప్రజలందరిని ఆహ్వానించారు? *(1వ వచనం చూడండి)*
- రాజు ఈ ఆహ్వానాన్ని ఎలా పంపించాడు? *(10వ వచనం చూడండి. అతడు వార్తాహరులను పంపాడు)*
- ప్రజలలో కొంతమంది ఏ విధంగా స్పందించారు? *(11వ వచనం చూడండి)*
- కొంతమంది ప్రజలు సరిగ్గా స్పందించునట్లు వారిలో కోరికనెవరు కలిగించారు? *(12వ వచనం)*
- దేవుని వాక్యం నుండి తాము విన్న దాన్ని ప్రజలు ఏ విధంగా అభ్యాసం చేశారు? *(14వ వచనం)*
- వారు చివరిసారిగా పస్కా పండుగను ఈ విధంగా ఏ రాజు పరిపాలనలో జరుపుకొన్నారు? *(26వ వచనం)*

తన ప్రజలలో పునరుజ్జీవాన్ని తెచ్చిన రాజైన హిజ్కియా కథను **నాటికగా ప్రదర్శించండి.** ఆరాధనను నడిపించే ముఖ్యనాయకున్ని సంప్రదించి ఈ నాటికను ప్రదర్శించడానికి ఏర్పాట్లు చేయండి. నాటికను సిద్ధపర్చడానికి పిల్లలతో కలిసి మీ సమయాన్ని వినియోగించండి. పెద్ద పిల్లలు చిన్న పిల్లలకు సహాయపడేలా చూడండి.

- **పెద్ద పిల్లలు** లేదా పెద్దవారు క్రింది పాత్రలు ధరించాలి.
  **కథకుడు :** కథను సంక్షిప్తంగా చెప్పి పిల్లలు ఎప్పుడు ఏం చెప్పాలో ఏం చేయాలో జ్ఞాపకం చేయాలి.
  **రాజైన హిజ్కియా :** చేతిలో కాగితాలుండాలి.

- **చిన్న పిల్లలు** క్రింది పాత్రలు ధరించాలి.
  **రాజు యొక్క వార్తాహరుడు**
  **సందేశం తిరస్కరించినవారు**
  సందేశం విన్న **ప్రజలు**
  **యాజకుడు**

**కథకుడు :** 2 దినవృ.30:1-12నుండి కథలోని మొదటిభాగం చెప్పి "రాజైన హిజ్కియా ఏమాజ్ఞాపిస్తున్నాడో వినండి" అనాలి.

**రాజైన హిజ్కియా :** వార్తాహరులారా దేశంలోని అన్ని నగరాలకు అన్ని పట్టణాలకు వెళ్ళండి. పస్కా పండుగ అచరించడానికి ప్రజలందరినీ యెరూషలేం పట్టణానికి ఆహ్వానించండి. మనందరం పశ్చాత్తాపపడి దేవుని ఆశీర్వదాలను పొందాలి.

**వార్తాహరుడు :** ప్రేక్షకులలో వేరువేరు వ్యక్తుల దగ్గరికెళ్ళి పశ్చాత్తాపపడండి. పస్కాపండుగ ఆచరించడానికి యెరూషలేం రండి.

**సందేశాన్ని తిరస్కరించినవారు :** అబ్బా యెరూషలేం చాలా దూరం అక్కడికి వెళ్ళలేం.

**సందేశం విని అంగీకరించిన ప్రజలు :** అవును మనం పశ్చాత్తాపపడడానికి దేవుడు మనకు సహాయం చేస్తాడు మనం వెళ్దాం.

**కథకుడు :** 2 దినవృ.30:13–27 నుండి కథలోని రెండవ భాగం చెప్పి "ప్రజలేమంటున్నారో వినండి" అనాలి.

**సందేశం అంగీకరించిన ప్రజలు :** "మేం పస్కా పండుగ ఆచరించడానికి యెరూషలేంకు వచ్చాం, ఏకైక సత్యదేవున్ని సేవించాలని ఆశిస్తున్నాం. ఇక్కడున్న బలిపీఠాలను దేవతాస్తంభాలను మరియు విగ్రహాలను నాశనం చేద్దాం"

**రాజైన హిజ్కియా :** ఈ గొప్ప పండుగకు అవసరమైన వాటిన్నింటిని నేను మీకు సమకూరుస్తాను. ఒకవేళ మనం పశ్చాత్తాపపడినట్లైతే దేవుడు మన ప్రార్థనలు వింటాడు.

**యాజకులు :** అందరూ కలిసి సంతోషించడమెంతో మంచి విషయం. మరొక వారం కూడా పండుగ జరుపుకొందాం. రాజైన సొలొమోను కాలం తర్వాత ఇటువంటి పునరుజ్జీవం మళ్ళెప్పుడూ రాలేదు.

**కథకుడు :** నాటిక అయిపోయిందని ప్రకటించి, ప్రదర్శనలో సహాయపడిన వారందరికి కృతజ్ఞతలు చెప్పాలి.

**ప్రశ్నలు :** ఒకవేళ పిల్లలు ఈ నాటికను పెద్దల కొరకు ప్రదర్శించినట్టయితే పాఠం మొదటి భాగంలో ఇవ్వబడిన ప్రశ్నలను కూడ వారు పెద్దవారినడగవచ్చు.

**చర్చ :** రాజైన హిజ్కియా చెప్పినట్టుగా చేసిన ఇతర ప్రజలను గూర్చిన ఉదాహరణలు చర్చించండి.

- దేవుని అవసరత ఉన్న ప్రజల వద్దకు పశ్చాత్తాపాన్ని గూర్చిన సందేశం తీసుకొని వెళ్ళిన వారెవరు?
- ఈ రోజుల్లో దేవుని ప్రజలు ఎప్పుడు కూడుకొని ప్రార్థించి కలిసి పండుగ చేసుకొంటారు?

ఒక సందేశం వ్రాసిన ఉత్తరం **పటాన్ని గీసి,** దానిని చూస్తూ తాము కూడా గీయాలని పిల్లలకు చెప్పండి. వారు తమ పటాలను పెద్దలకు చూపించాలి. లేదా ఇంటివద్ద తమ తల్లిదండ్రులకు చూపించాలి. పశ్చాత్తాపాన్ని గూర్చిన సందేశాన్ని మనం ఎలా ఇతరులకు అందిస్తామో ఈ కథ వివరిస్తుందని చెప్పాలి. అప్పుడు మనందరం కలిసి ప్రార్థించి, దేవున్ని వెదకాలి. పెద్ద పిల్లలు చిన్న పిల్లలకు సహాయపడాలి.

**కంఠత వాక్యం :** ఫిలిప్పి 2:2–3.

**కవిత :** కీర్తన 14:1–3లోని వచనాలను ముగ్గురు పిల్లలు కంఠతా చెప్పాలి.

పెద్ద పిల్లలు ఆత్మీయ పునరుజ్జీవనం గూర్చి పాటలు, కవితలు, నాటిక వ్రాయాలి వారు కలిసి ఈ పనిని చేయవచ్చు ఇంటివద్ద కూడా వారీపని చేయవచ్చు.

**ప్రార్థన :** "దేవా ఇశ్రాయేలీయులవలె మేంకూడా తిరుగుబాటు చేసేవారం. అవిశ్వాసులం మేము పశ్చాత్తాపపడినప్పుడు నీవు మా ప్రార్థనను వింటావు గనుక స్తుతిస్తున్నాం. మేంకలసి పండుగ చేసుకొన్నప్పుడల్లా నీవు మమ్మల్ని గొప్పగా దీవించు."



Copyright © 2004 by Paul-Timothy. May be freely copied. Download from www.Paul-Timothy.net